కర్నూలు | నంద్యాల
వార్త
19 ఆగస్టు 2025 మంగళవారం పేజీలు 4

# పోలీసు ప్రజాసమస్యల పరిష్కారానికి.. 66 ఫిర్యాదులు

**- విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేస్తాం**
**- జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల టెక్కె, 18 ఆగస్టు, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పోలీసు కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 66ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తి స్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను సంబంధిత అధికారులు చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు తదితర ఫిర్యాదులు అందాయని ఎస్పీ అధిరాజ్ సింగ్ తెలిపారు.



## అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల టెక్కె, 18 ఆగస్టు, ప్రభాతవార్త:** ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చే అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్ఓ రామునాయక్‌లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజలు జిల్లా నలుమూలల నుండి ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి సమస్యల పరిషా ్కరం కోసం పీజీఆర్ఎస్ సమావేశానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్ వారికి అర్థమయ్యే విధంగా స్పష్టంగా ఇవ్వాలని, అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువులోపల పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# 10 గేట్ల గుండా.. కృష్ణమ్మ పరుగులు..!

**: జూరాల, సుంక్కేసుల, హంద్రీల నుండి పెరిగిన వరద..**

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు18, ప్రభాతవార్త :** గంగమ్మ పరుగులు,కృషణమ్మ ఉరకలు వేస్తూ దిగువ సాగర్‌కు దూసుకుపోతుంది.ఎగువ రిజర్వయర్ల్‌కు బారిగా నీటి ఉధృతి పెరగడంతో నీటిని దిగువ విడుదల చేయడంతో శ్రీశైలం జలకళతో పోటేత్తుతుంది.నిండుకుండను తలపిస్తూ తోనికిసులాడుతుంది.వరద ప్రవాహ వేగం అంతకంతకు పేరగడంతో శ్రీశైలం జలవనరులశాఖ ఇంజనీర్లు రెడియల్ క్రస్ట్‌గేట్ల సంఖ్యా ్యను పెంచి నీటిని విడుదల చేయడం జరుగుతుంది.వరద పోటుతో గంగమ్మ తన వంపు సొ ంపులతో వాగులు,వంకలను సైతం కలుపుకుంటు వడివడిగా సాగుతుంది. జలశయం క్రస్ట్‌గేట్ల నుండి ఎగిసి పడుతున్న జలదారలన్ని చూపరులను కట్టిపడేస్తుంది.డ్యాం గేట్లు తేరవడంతో హైదరబాద్ టు శ్రీశైలం రోడ్లన్ని వాహనాలతో రద్దిని తలపిస్తున్నాయి. సాగిపోతున్న కృష్ణమ్మను సందర్శకులు కన్నులారా వీక్షిస్తూ తమ వంపుసోంపులను చరవాణీలో బందిస్తున్నారు.రిజర్వర్ వద్ద యాత్రికుల సందడి పెరుగుతుంది. వచ్చి చేరుతున్న వరద నీటిని శ్రీశైలం డ్యాం ఇంజనీర్లు ఎప్పటికప్పుడు అంచన వేసూ్ త గేట్ల సంఖ్యాను పర్యవేక్షిస్తున్నారు.డ్యాంలో గరిష్టస్థాయి నీటినిల్వలు నిలకడగా ఉంచుతూ అధిక చేరిక నీటిని విడుదల చేయడం జరుగుతుంది.సోమవారం సాయంత్రం 6గంటల సమయానికి పది రెడియల్ క్రస్ట్‌గేట్ల గుండా ఒక్క స్పిల్‌వే ద్వారా 3,04,690 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.ఒకొక్క గేటు 12 అడుగుల ఎత్తుమేరలో ఉంచి నీటి విడుదల కొనసాగిస్తున్నారు.కాగా శ్రీశైలం జలశయం నీటిమట్టం సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి 881.60 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 197.0114 టియంసిల నీరు నిల్వగా ఉంది.ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల స్పిల్‌వే గుండా 2,08,530 క్యూసేక్కుల నీరు,విధ్యుత్ ఉత్పత్తి గుండా 29,707 క్యూసేక్కుల నీరు,సుంకేసుల నుండి 87,158 క్యూసేకు ్యల నీరు,హంద్రీ నుండి 3,750 క్యూసేకు ్యల నీరు మొత్తం 3,00,174 క్యూసేక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు ఇన్‌ఫ్లోగా వచ్చిచేరుతుంది. ఈక్రమం లోనే శ్రీశైలం కుడిగట్టు విధ్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం 30,784 క్యూసేక్కుల నీరు,ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 35,315 క్యూసేక్కుల నీరు విడుదల అవుతుంది.



## భారీ వర్షం.. రైతులకు అపార నష్టం

**: చేతికొచ్చిన పంట నీటి పాలు**
**: ఆందోళన చెందుతున్న అన్నదాతలు**

**పెద్దకడబూరు ఆగస్టు 18 ప్రభాతవార్త:** గత రెండు వారాలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రైతన్నలకు అపార నష్టం జరుగుతుందని పలు గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు పంట చేతికొచ్చే సమయంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో పంట నీటి మునిగి పనికి రాకుండా పోతుందని పలువురు రైతులు వాపోతు న్నారు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బసలదొడ్డి గ్రామానికి చెందిన జి నరసింహులు అనే రైతు రెండు ఎకరాల వేరు శనగ పంట నీటిలో మునిగిపోవడంతో రైతు గగ్గోలు పెడుతున్నారు దాదాపు తనకు ఒకటిన్నర లక్ష పంట నష్టం జరిగిం దని సోమవారం విలేకరుల ముందు వాపోయాడు పంట చేతికి వచ్చి ఇంటికి చేరే సమయంలో ఇలా భారీ వర్షాలు కురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు నీటి మునిగిన వేరుశనగ పంట పనికి రాకుండా పోతుం దని పంటలను కాపాడుకునేందుకు నానా అవ స్థలు పడుతున్నామన్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు చాలా గ్రామాల్లో వేరుశనగ పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలుస్తుంది పత్తి రైతులు తమ పంటను కాపాడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు పత్తి పంట కాయ మొగ్గ దశలో ఉండడంతో వర్షాలు ఎక్కువై కాయలు రాలిపోవడంతో ఆందోళన చెందుతున్నారు భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదు కోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు



## పొంగిన పెద్దవాగు.. ఆగిన రాకపోకలు




**కొత్తపల్లె, ఆగస్టు 18, ప్రభాతవార్త:** శివపురం నుండి ఎం లింగాపురం వెళ్లె దారిలో పెద్దవాగు పొంగడంతో రాకపోకలు ఆగిపోయాయి. శివపురం నుండి జానాలగూడెం వరకు 11 గ్రామాలకు కొత్తపల్లె మండల కేంద్రానికి, ఆత్మకూరు పట్టణానికి రాకపోకలు అగిపోయాయి. ఈనెల 13న వాగుపొంగి రెండురోజుల పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆదివారం రాత్రి ఎడతెరిపి లేకుండా వర్షం కురియడంతో మరలా పెద్దవాగు పొంగింది. దీంతో రాకపోకలు అగిపోయాయి. అత్యవసర పనులు అనారోగ్యపరిస్థితుల వారు ప్రమాదకరంగా ట్రాక్టర్‌పై వాగుదాటారు. ట్రాక్టర్ దాటిచేందుకు ద్విచక్రవాహనానికి రూ.50 లు, మనిషికి రూ.20ల ప్రకారం వసూలు చేస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో ఎంతైనా చెల్లించేందుకు ప్రయాణికులు ముందుకు వస్తున్నారు. అధికారులు స్పందించి అత్యవసర పరిస్థితుల వారిని ఉచితంగా వాగుదాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## జలపాతం వద్ద సందర్శకుల సందడి

**కొత్తపల్లె, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏకైక సరస్వతి క్షే త్రమైన కొలనుభారతి క్షేత్రంలో పచ్చని ప్రకృతి ఒడిలో కనువిందు చేస్తుంది. నల్లమల ఆటవీప్రాంతంలో చుట్టు ఎతైన చెట్లు పక్షుల కిలకిల రాగాలు, భక్తులను కొత్త అనుభూతులను పంచుతున్నాయి. ఈఅధ్యాత్మిక క్షేత్రం సమీపంలో ప్రస్తుతం జలపాతం కనువిందు చేస్తుంది ఎతైన నల్లమల కొండల



నుంచి వర్షపు నీరు జాలు వారుతుంది. కొన్నిరోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తుం డడంతో జలపాతం సవ్వడి చేస్తుంది. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం తరలివస్తున్న భక్తులు ప్రత్యేక పూజల అనంతరం జలపాతం చూసేందుకు వెళ్తున్నారు. అక్కడి నీటిలో జలకాలాట లాడుతూ ఆనందంగా గడుపుతున్నారు.



# నిర్ణీత గడువు లోపు.. అర్జీలు పరిష్కరించండి

**: పరిష్కారంలో ప్రజల నుండి సానుకూల స్పందన ఉండాలి : జిల్లా కలెక్టర్**

**కర్నూలు, ఆగస్టు 18, ప్రభాతవార్త :** నిర్ణీత గడువు లోపు అర్జీలను పరిష్కరించక పోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షిం చారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని చెప్పినప్పటికీ ఆదోని మున్సిపల్ కమిషనర్ వద్ద 5, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, కర్నూలు వద్ద 2, ఇన్స్పెక్టర్ వక్ఫ్ బోర్డు, కర్నూలు వద్ద



1 అర్జీ గడువు దాటినా పరిష్కరించలేదని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. అర్జీల పరిష్కారంపై ప్రభుత్వం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోందని, కొంతమంది అధికారు లపై ప్రజల నుండి వ్యతిరేక స్పందన వచ్చిందని కలెక్టర్ తెలిపారు. అధికారులు ప్రజలతో బాగా మాట్లాడి వారి సమస్యలను గడువు లోపు పరిష్కరించి ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సమావేశం లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డి. ఇ. ఓ పాల్‌కు.. అమరావతి పిలుపు

**కర్నూలు ఆగష్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారికి శామ్యూల్ పాల్ అమరావతి నుంచి పిలుపు రావటంతో ఆయన హడా విడిగా ప్రయాణమై వెళ్ళారు. వివాదాల సుడి గుండంలో మునిగిన పాల్ వివాదం ఏ మలుపుకు దారి తీస్తుందో చూడాలి మరీ! ఇటీవల డి.ఇ.ఓ పాల్ పై రకారకాల ఆరోపణలు రావటంతో అమరావతి పిలుపు కీలకమైంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ గారి దృష్టికి ఈ వివాదాలు రావటంతో డి.ఇ.ఓ తనను కలవాల్సిందిగా ఆదేశించినట్లు తెలిసింది. అయితే పాల్ చుట్టూ వ్యతిరేక వర్గాలు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నాయని భోగట్టా. క్రింది స్థాయి నుంచి వచ్చిన వ్యక్తి పాల్ ఒక్కసారిగా జిల్లా విద్యాధికారిగా ప్రమోషన్ పై వచ్చి తమ పై పెత్తనం చెలాయించటంపై కొందరు ఓర్వలేక డి. ఇ . ఓ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలుస్తుంది. ఈ వివాదాలకు కేంద్ర బిందువు గుడూరు మండల కేంద్రంలోని ఒక ప్రధానోపాధ్యాయుడే కారణమని తెలుస్తుంది . ఈ ఉపాధ్యుడి పట్ల ఇప్పటికె ఆనేక ఆరోపణలతో సర్వీస్ చార్జ్ షీట్లు నమోదైనట్లు తెలుస్తుంది. డి .ఇ.ఓ కు హెచ్.ఎం.కు మధ్య వివాదం రేగి వివాదాలకు దారి తీసినట్లు తెలుస్తుంది. హెచ్. ఎం చెప్పినట్లు డి.ఇ. ఓ పాల్ అంగీకరించకపోవటంతో అతనిపై వివాదాలకు తెరలేపినట్లు తెలుస్తుంది. నకిలీ సర్టిపికెట్లు, దొంగ సర్టిపికెట్లు అంటూ డి.ఇ.ఓ.పై ఆరోపణలు చేస్తున్నారని విద్యాశాఖలో చెప్పుకుంటున్నారు. ప్రభత్వ ఉద్యోగులుగ పనిచేస్తూ ప్రమోషన్ల కోసం పరీక్షలు రాయటం సహజం. ఆ అవకాశాన్ని వినియోగించుకోవటంలో తప్పు లేదు . అయితే దుర్వినియోగం చేస్తే శిక్ష తప్పదు. డి.ఇ.ఓ పాల్ విషయంలో ఏమి జరుగుతుందో వేచి చూద్దాం



# అక్రమార్కుల గుండెల్లో.. సింహ స్వప్నం..!



- అవినీతి, అక్రమ దందాలకు చెక్
- జిల్లా పై పటిష్ట నిఘా..!
- ఆయన పరిధిలోని పోలీసులకు అండగా..
- అక్రమాలకు, అవినీతికి ఆమడ దూరంలోనే..
- తప్పు చేస్తే సిబ్బందినైనా ఉపేక్షించని నైజం..
- అడ్డగోలు అరెస్టులకు పాల్పడితే ఒప్పుకోరు



**పోస్టు ఏదైనా లక్ష్యంతో పనిచేస్తారు. పార్టీలకతీతంగా విధులు నిర్వర్తిస్తారు. ఏదైనా జిల్లా పోలీసులకు సపోర్ట్ అవసర మైతే.. కొండంత అండగా నిలుస్తారు. ప్రజలతో స్నేహంగా ఉంటారు.. తమ వరకు వచ్చిన సమస్యలపై పరిష్కారమయ్యే వరకు వాటిని వదలరు. అవినీతి మరకకు ఆమడ దూరం.. వెరసి.. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఎక్కడ పని చేసినా.. పోస్టింగ్ ప్రధాన్యతను చూడరు.. ప్రత్యేక ముద్రను వేస్తారు. అడ్డ గోలు అరెస్టు లకు ఒప్పుకోరు.. అలాగని నేరస్తులను ససేమిరా వదలరు.. తమ దృష్టికి ఎలాంటి సమస్య వచ్చినా.. ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా.. బ్యాలెన్స్ చేసుకుంటూ బాధితులకు రక్షణగా ఉంటారు.**

**కర్నూలు ఆగష్టు 18, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు జిల్లా ఎస్పీ గా విక్రాంత్ పాటిల్ బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి నేటి వరకు జిల్లా పరిధిలో పెద్దగా చెప్పుకోదగిన నేర ఘటనలు చోటు చేసు కోలేదు..ఏదైనా సంఘటన జరిగితే 24గంటలు గడవక ముందే వాటికి సరైన సమాధానమిచ్చేస్తారు. జిల్లాల పోలీసులకు పూర్తి స్వేచ్చనిస్తూ.. మరోవైపు తన దైన శైలిలో తమ పరిధిలోని జిల్లాల్లో నిత్యం పర్యటిస్తూ.. తప్పులు జరిగితే వాటిని సున్నితంగా సరిదిద్దుతూ.. "మా.. ఎస్పీ సార్ సూపర్" అనేలా వ్యవహరిస్తున్నారు. నేరాల్లో సిబ్బంది పాత్ర ఉన్నా.. విధుల్లో నిర్లక్ష్యం వహించినా.. కఠిన చర్యలు తీసుకోవడంలో కూడా వెనుకాడరు. గత ప్రభుత్వం లోనూ ప్రశంసలు అందుకున్నారు.. నేటి కూటమి సర్కార్లో కూడా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పై సదభిప్రాయమే ఉంది. దీంతో ఆయన పని వేగం మరింత పెరిగింది. ఫిర్యాదుదారులు తమ వద్దకు వస్తే.. సావ





ధానంగా వారి సమస్యను తెలుసుకోవడం.. తక్షణమే సమస్య పరిష్కారం కోసం సిబ్బందిని ఆదేశిస్తారు. కొంతమంది అధికా రులు అయితే.. అంతటితో తమ పని అయిపోయిందని భావిస్తారు. కానీ.. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాత్రం ఆ సమస్య పరి ష్కారం అయ్యే వరకు వాకబు చేస్తూనే ఉంటారు. ట్రాఫిక్ రూల్స్.. తప్పనిసరి..! పోలీసులు ఇక్కడ లేరు కదా.. అనుకుని ఇష్టానుసారంగా రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు మీరితే.. కేసులు నమోదు చేస్తాం.. అతివేగం వలన ప్రమాదాలు జరిగే...

• వివరాలు 2లో

## ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి.

**: పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.: ఆదోని సబ్ కలెక్టర్**

**ఆదోని, ఆగస్టు 18 ప్రభాతవార్త :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారు లకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని.1. మంత్రాలయం మండలం మాధ వరం గ్రామానికి చెందిన కొట్టాల రామన్న సంబంధించి సర్వేనెంబర్ 607 నందు 4.28 ఎకరాల భూమి కొనుగోలు ద్వారా సంక్రమించినది సదరు భూమి ఆన్లైన్ నందు పేరు నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు.2. ఆదోని మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన ఎర్రి స్వామి సంబంధించి సర్వేనెంబర్ 41సి నందు 1.24 ఎకరాల ఉండగా ప్రస్తుతం సదరు భూమికి సంబంధించి సర్వే చేసి హద్దులు చూపవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయపు డివోఏ తిమ్మక్క, డి ఎల్ డి వో బాలకృష్ణారెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, ఆర్టీవో పరిపాలన అధికారి రమాదేవి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీవుల్లా, గృహ నిర్మాణ శాఖ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఉప తహాశీల్దారు బాబు, పౌర సరఫ రాల శాఖ ఉప తహాశీల్దారు రుద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# త్వరలోనే రోడ్డు వేయిస్తాం..!

**– మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్**



**వెల్దుర్తి, ఆగస్టు18, ప్రభాతవార్త :** మీ కాలనీలో త్వరలోనే సిసి రోడ్డు వేయిసా ్తమని రాణితోట కాలనీవాసులను ఉద్దేశించి తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. తమ కాలనీలో అభివృద్ధి పనులు చేయాలని కాలనీవాసులు ఫ్లెక్సీ కట్టిన విషయాన్ని తెలుసుకొని సోమవారం ఆయన 12 వార్డులో ఉన్న రాణితోట, అల్లీపీర భజన మందిరం కాలనీలకు వెళ్లారు. అక్కడి ప్రజల సమస్యలను ఇంటింటికి తిరిగి అడిగి తెలుసుకున్నారు. తమకు డ్రైనేజీ, సిసి రోడ్లు వేయాలని వారు కోరగా వినాయకచవితి పండుగ పూర్తయ్యాక సిసి రోడ్డు పనులు పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో వేయిస్తామన్నారు. అదేవిధంగా అల్లీపీర భజనమందిరం వీధిలో సైతం ఆయన తిరుగుతూ అక్కడి ప్రజల విన్నపాన్ని స్వీకరించారు. మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు హరి, నాగేంద్ర, రఘు, వార్డు సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**– మాజీ జడ్పీటిసి యల్.ఇ.పుష్పావతికి వినతిపత్రం అందించిన మందిరం వీధి మహిళలు..**

పట్టణంలోని 12వ వార్డులో ఉన్న రాణితోట, మందిరం వీధిలో మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ పర్యటించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో మందిరం వీధిలో ఉన్న మహిళలు సోమవారం సాయంత్రం మాజీ ఎంపిపి ఇంటికి వెళ్లారు. అక్కడ ఆయన సతీమణి మాజీ జడ్పీటిసి యల్ఇ.పుష్పావతిని వారు మర్యాదపూర్వకంగా కలిశారు. తమ కాలనీలో సిసి రోడ్డు వేయాలని కోరుతూ ఆమెకు వారు వినతిపత్రం సమర్పించారు.



## అక్రమార్కుల గుండెల్లో.. సింహ స్వప్నం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అవకాశం ఉంది. రోడ్డు ప్రమాదంలో నష్టం జరిగితే.. ఆ వ్యక్తిపై ఆధారపడిన కుటుంబానికి తీరని దుఃఖమే మిగులుతుంది. మేం చెప్పేది.. వాహన చోదకుల మంచి కోసమే. ఒకవేళ ఏదైనా వాహనం చోరీకి గురైతే.. ఆ వాహనానికి నబంర్ ప్లేట్ లేకపోతే.. వాటిని సత్వరమే ట్రేస్ చేయాలంటే కాస్త కష్టం. అధిక శబ్దం చేసే సైలెన్సర్లను వినియోగిస్తే.. గుండె సంబంధిత వ్యాధులు కలిగిన వారికి ఇబ్బంది కలిగే అవకాశం.. అంతేకాకుండా చుట్టుపక్కల వారికి కూడా మరింత ఇబ్బంది కూడా కలుగుతుంది. అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను విక్రయించే షాపులపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. నంబర్ ప్లేట్లపై కేవలం నంబర్ మాత్రమే ఉండాలి. మహిళలకు అండగా శక్తి టీం..! మహిళల జోలికొచ్చినా.. వారిని అగౌరవపరిచేలా ఎవరు ప్రవర్తించినా సహించేది లేదు.. కాలేజీలు, కార్యాలయాలు, జనరద్దీ ప్రాంతాలు ఇలా ఎక్కడ పడితే అక్కడ మా శక్తి టీం తిరుగుతూ ఉంటుంది. మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలిగినా... అందుకు కారణమైన వారిపై తీవ్రమైన చర్యలు తప్పవ్. అదే విధంగా.. మేమున్నది ప్రజారక్షణకే. ప్రజలు తమ వంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాలి. మీమీ ప్రాంతాల్లో నేర సమాచారం, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై, ఆకతాయిల వేధింపులు వంటి ఘటనలు చోటు చేసుకుంటే తక్షణమే మాకు మెజేస్ చేయండి.. లేదా కాల్ చేయండి..సత్వరమే ఆ ప్రాంతానికి పోలీసులు చేరుకుని.. సమస్యను పరిష్కరిస్తారు. స్వయంగా పర్యవేక్షిస్తాం..! కర్నూలు జిల్లాలో వస్తున్న పలు ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా పై ఎక్కువగా దృష్టిసారించాం. ప్రత్యేక టీంలతో పాటు మహిళా టీంలతో పగలు గస్తీ నిర్వహిస్తున్నాం.. రాత్రిళ్లు అదనంగా మరికొన్ని టీంలతో కూడా జిల్లాలో డేగకన్నుతో గస్తీ చేపట్టాం. అనవసరంగా అర్థ రాత్రిళ్లు బయటకు వచ్చి హడావుడి చేస్తే సహించం. ఎక్కడెక్కడో సుదూర ప్రాంతాల నుంచి జిల్లాకి రాత్రిళ్లు ప్రజలు ప్రయాణించి బస్సుల్లో, రైళ్లలో వస్తుంటారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగ కుండా చర్యలు చేపట్టాం. అనుమానిత ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్ ఎక్కువగా చేపడుతున్నాం. బహిరంగంగా మందుకొట్టి, ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే.. వారిపై పోలీసు చర్యలు చేపడతాం. పగలూ, రాత్రి తేడా లేదు.. ప్రజలకు ప్రశాంతమైన జీవనాన్ని అందించేందుకు వెన్నంటి ఉంటాం. ప్రజల్లో పోలీసు లపై నమ్మకాన్ని మరింతగా పెంచుతాం. పోలీస్ నిఘా పటిష్టంగా ఉంది. రౌడీషీటర్ల కదలికల పై నిఘా..! కర్నూలు జిల్లా, నియోజకవర్గాల్లో ఆయా పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకుంటే తాట తీస్తామని హెచ్చరించారు. గతంలో మాదిరిగా ఉంటే కుదరదని, ప్రతి ఒక్కరి కదలికలపై సునిశిత నిఘా పెడతామన్నారు. ఎటువంటి కేసుల్లోనైనా ప్రమేయం ఉంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇకపై మీరు హాయిగా ఉండి, ప్రజల్ని హాయిగా ఉండనివ్వాలని వారికి సూచించారు.

## అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్‌లో ధరఖాస్తు చేసుకోవాలి



**కొత్తపల్లె, ఆగష్టు 18, ప్రభాతవార్తః** అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉండి లబ్ధిపొందని రైతులు ఈనెల 20లోపు రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ పోర్టల్‌లో ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలిపారు. ఆమె సోమవారం మండలంలోని నందికుంట గ్రామంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన ఈకేవైసీ కానీ, తిరస్కరణకు లోనైన రైతులు రైతుసేవా కేంద్రాల్లో సంప్రదించి అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో తగిన ధృవీకరణ పత్రాలతో ధరఖాసు ్త చేసుకోవాలని సూచించారు. రైతులు వివిధ పంటల్లో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. పత్తిపంట నీటిముంపుకు గురైనప్పుడు పిందెలు, కాయలు రాలిపోతాయని నీటి ముంపుకు గురైనప్పుడు నీరు తీసి సస్యరక్షణ పద్దతులు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సేవా సిబ్బంది శేషు, రైతులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**– సీపీఎం నాయకులు**



**దేవనకొండ, ఆగస్టు18, ప్రభాతవార్త;** గత 15 రోజులుగా కురుస్తున్న వర్షాల ధాటికి రైతులు సాగుచేసిన పంటలు దెబ్బతిన్నాయని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తెర్నెకల్, పాలకుర్తి రెవెన్యూ పరిధిలోని గ్రామాలను సీపీఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, మండల కమిటీ సభ్యులు అశోక్, బాషా, మహబూబ్‌బాషా, పాండురంగడు, తెర్నెకల్ నాయకులు వి.టి.దొడ్డప్పతో కలిసి సీపీఎం బృందం పరిశీలించింది. వీరశేఖర్ మాట్లాడుతూ వర్షాలకు రైతులు సాగుచేసిన ఆముదం, పత్తి, వేరుశనగ తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. వ్యవసాయ అధికారులు పంట పొలాలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఏఓ ఉషారాణికి వినతి పత్రం అందజేశారు. రైతులు రంజాన్, నభిసాబ్, మాదన్న, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## మార్కెట్ చట్టాలను రద్దు చేయాలని సిపిఐ ధర్నా



**కోడుమూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త ః** రైతాంగాన్ని నష్ట పరుస్తున్న మార్కెట్ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ అనుబంధ సంస్థ అయిన ఎ.పి రైతు సంఘం ఆద్వర్యంలో ధర్నా చేశారు. స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమానికి ఆయా గ్రామాల నుంచి రైతులు తరలొచ్చి అంధోళనలో పాల్గొన్నారు. ధర్నా నుద్దేశించి రైతు సంఘం నాయకులు కుళాయి రాముడు, సిపిఐ కార్యదర్శి శేషుకుమార్, ఎఐటియుసి నాయకులు ఎం.రాముడు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాం గాన్ని అదోగతి పాలుచేస్తున్నాయన్నారు. రైతు విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పాలక వర్గాల విధానాలను రైతులంతా ఎండగట్టాలన్నారు. దేశంలో రైతాంగానికి నష్టం తెచ్చే మూడు నల్ల చట్టాలను అమలుకు చేయడానికి పూనుకుంటే ఏపి రైతు సంఘం, భారత కమ్యూనిష్టు పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహించి నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటాలను సాగించాలని పిలుప ునిచ్చారు. వర్కూరు సిపిఐ నాయకులు మునుస్వామి, మండల సహాయ కార్యదర్శి గోవిందు, హమాలి సంఘం నాయకులు మద్ది, చిన్న బజారి, దాము, మద్దిలేటి, అభి, నాగేష్ పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్నస్వామివారిని దర్శించుకున్న ఏపీ వాల్మీకి డైరెక్టర్

**– ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు**



**కౌతాళం, ఆగస్టు18, ప్రభాతవార్త;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామివారిని సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి సంఘం డైరెక్టర్ తొల్ల మంజునాథ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా ఈరన్నస్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. చిరంజీవి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వారం రోజులపాటు జన్మదిన వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ముందు ఆయనకు ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, పూలమాలలు, శాలువాతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యనిర్వహణ సభ్యులు కొండలు, నరసింహ, మంత్రాలయం చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు రామాంజనేయులు, జనసేన నాయకులు యేసేపు, అబ్దుల్, ఖాదర్, ఎహసేని, ఆలం బాషా, రాంప్రసాద్, రామంజి, రాజు, దేవన్న, లక్ష్మన్న, రఘు, మైబోలి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్నస్వామి వారికి నదీ స్నానం

**కౌతాళంరూరల్, ఆగస్టు18, ప్రభాతవార్త;**

రాష్ట్రంలోని ప్రసిద్ధగాంచిన ఉరుకుంద ఈరన్నస్వామి వారికి శ్రావణమాసం చివరి సోమవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ కె.వాణి ఆధ్వర్యంలో ఉరుకుంద ఈరన్నస్వామి విగ్రహాలను పల్లకిలో యేటికి తరలించి నదీ స్నానం చేయించారు. భక్తులు, ఆలయ అధికారులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ఉరుకుంద ఈరన్నస్వామి వారి శ్రావణమాస ఉత్స వాలను భక్తులు, అందరి అధికారుల సహకారంతో విజయవంతం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్ా ్థన అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆవులు, దున్నపోతుల దాడిలో దెబ్బతింటున్న వరి, మొక్కజొన్న పంటలు

**రుద్రవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త :**



దేవతల పేరు మీద వదిలిన ఆవులు, దున్నపోతులు పంటలపై దాడిచేసి తీవ్రంగా నష్టం చేస్తున్నాయి. మండలకేంద్రమైన రుద్రవరంలో దేవతల పేరు మీద సుమారు 60కి పైగా ఆవులు, దున్నపోతులను వదిలారు. ఈ ఆవులను యజమానులు ఇంటిదగ్గర కట్టివేయకుండ అలాగే వదిలేస్తున్నారు. దీంతో ఆవులు రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తూ వాహన రాకపోకలకు అంతరాయం కలుగ చేయడంతో పాటు బాటసారులపై దాడి చేస్తున్నాయి. పగలు సమయంలో గ్రామ సమీపంలో రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న పంట పొలాల్లో విచ్చలవిడిగా సంచరిస్తూ పంటలను ధ్వంసం చేస్తున్నాయి. గ్రామానికి చెందిన వెంకటరమణ, నాగచంద్రుడు, నాగభూషణం, ప్రసాదు, తదితర రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలను సుమారు 30 ఎకరాలకు పైగా ధ్వంసం చేశాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంటలు తీరా చేతికందే సమయంలో దేవతల పేరు మీద వదిలిన ఆవులు, దున్నపోతులు పంట పొలాల్లో సంచరిస్తూ తీవ్రంగా నష్టపరిచాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దేవతల పేరు మీద వదిలిన ఆవులను వాటి యజమానులు ఇంటిదగ్గర కట్టి వేయకుండ ఇలా వదలడం వల్ల పగలంతా పంటపొలాల్లో రాత్రి సమయాల్లో గ్రామంలోని రోడ్లపై సంచరిస్తూ ప్రజలను వాహనదారులు ఇబ్బందులను గురిచేస్తున్నాయి. అధికారులు స్పందించి వెంటనే ఆవులు, దున్నపోతుల సమస్యలేకుండ చూడాలని గ్రామప్రజలు, రైతులు కోరుతున్నారు.



**ఆవుల దున్నపోతుల దాడిలో పంటలు తీవ్రంగా నష్టపోతున్నాం: వెంకటరమణ:** రుద్రవరం:దేవతల పేరుమీద వదిలిన ఆవులు, దున్నపోతులు పంటలపై దాడి చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నాం. ఇలా దేవతల పేరు మీద గ్రామం మీద వదిలి రైతులను నష్టపోయే విధంగా చేస్తున్న వాటి యాజమానులపై అధికారులు చర్యలు తీసుకోవాలి. దెబ్బతిన్న పంట నష్టపరిహారం వాటి యజమానులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

**దేవత ఆవులు, దున్నపోతులు ట్రస్టులకు అప్పగించాలి: రైతుప్రసాద్:** రుద్రవరం గ్రామం:దేవతల పేరు మీద వదిలిన ఆవులను, దున్నపోతులను ట్రస్టులకు అప్పగించాలి. నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న, వరి పంటలను సాగుచేశాం. ఒక్కసారిగా 20 ఆవులు పంటలపై పడి ధ్వంసం చేశాయి. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగుచేసి తీవ్రంగా నష్టపోయాం. ప్రభుత్వం ఆదుకోవాలి.

**వాహనదారులను ఇబ్బందిపెడుతున్నాయి: నాగచంద్రుడు:** రుద్రవరం: దేవతల పేరు మీద వదిలిన ఆవులు రోడ్లపై తిరుగుతూ వాహనదారులు, ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. కొన్ని సమయాల్లో దాడులు కూడ చేస్తున్నాయి. వీటిని యజమానులు ఇంటిదగ్గర కట్టివేయకుండ అలాగే వదిలేస్తున్నారు. దీంతో ఆవులు రోడ్లపై పంట పొలాల్లో తిరుగుతూ పంటలను నష్టం చేయడమే కాకుండ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి ఆవులను దూరంగా తీసుకువెళ్లి గోశాలల్లో వదలాలి.

## రైతులు పొలాల్లో నిలిచిన నీటిని తొలగించుకోవాలి

**– ఏఓ ఉషారాణి – అధిక వర్షాలతో పంటలకు ముప్పు**



**దేవనకొండ, ఆగస్టు18, ప్రభాతవార్త;** అధిక వర్షాలతో పంటలకు ముప్పు ఏర్పడుతుందని, రైతులు పొలాల్లో నిలిచిన నీటిని తొలగించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఉషారాణి అన్నారు. సోమవారం ఆమె రైతులు సాగుచేసిన పత్తి పంటల్లో నిలిచిను వర్షపునీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల పొలాల్లో నీరు నిల్వ ఉన్నాయన్నారు. ఎప్పటికప్పుడు నీటిని బయటకు వదలాలన్నారు. ఎక్కువ వర్షాల వల్ల నీరు నిల్వ ఉంటే మొక్కల వేర్లు కుళ్లిపోతాయని, పంటకు పోషకాల లోపం వస్తుందన్నారు. అందుకోసం పొటాషియం నైట్రేట్ 20 గ్రాములు మరియు 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్, ఒక లీటర్ నీటిలో కలిపి వారానికి ఒకసారి చొప్పున మూడుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. పూత పిందె రాలకుండా 4 ఎం.ఎల్ ప్లానోఫిక్స్ 20 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఒక ఎకరానికి 40 ఎం.ఎల్. మించకుండా ప్లానోఫిక్స్ పిచికారి చేయరాదన్నారు. మొక్కలకు కాయలు నల్లబడడం గమనించినట్లయితే ఒక లీటర్ నీటిలో 2 గ్రాముల కార్బండిజం మరియు 2 గ్రాముల మంకోజెబ్ లేదా 3 గ్రాముల కాప్రాక్సి క్లోరైడ్ వారానికి ఒకసారి చొప్పున మూడుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. ఆముదం పంటలో కంకిపై బూజు తెగులు గమనించినట్లయితే ఒక లీటర్ నీటిలో 2 గ్రాముల కార్బండిజం లేదా 2 గ్రాముల టేబుకనజోల్ వారానికి ఒకసారి చొప్పున మూడుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు.

## ట్రంప్, మోదీ ఆర్థిక విధానాలు వద్దు

**– ఏపీ రైతు సంఘం నాయకులు**



**దేవనకొండ, ఆగస్టు18, ప్రభాతవార్త;** మనదేశ ఆర్థిక రంగంపై ట్రంప్, మోదీ ఆర్థిక విధానాలు వద్దని, మనదేశ వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీల చొరబాటు నియంత్రించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు డిమాండ్ చేశరు. సోమవారం సీపీఐ, ఏపీ రైతుసంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో క్విట్ కార్పొరేట్ నిరసన కార్యక్రమం తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటిన ఉంచి ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. మన ప్రభుత్వం ఇప్పటికే నాలుగుసార్లు చర్చలు జరిపిందని, ఐదోసారి చర్చలకు అమెరికా అధికారులు రాబోతున్నారన్నారు. మూడోసారి అధికారం చేపట్టిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం రద్దయిన మూడు నల్ల చట్టాల కన్నా ప్రమాదకరమైన రైతు విధానాలను ప్రకటించిందన్నారు. వ్యవసాయరంగానికి ఇబ్బందికరంగా మారిన చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఏపీ రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కందప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సి.కృష్ణ, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి వి.రాజశేఖర్, సీపీఐ నాయకులు శేఖర్, రఫీ, భాస్కర్, బాషా, రామంజి, నాగరాజు, శంకర్, మహాదేవ, కోదండ, చంద్ర, మహమ్మద్, రామాంజనేయులు, కేశన్న, హనుమంతు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో కెనాల్‌లో దూకి దంపతుల ఆత్మహత్యయత్నం

**– తక్షణమే స్పందించి దంపతులను కాపాడిన బనగానపల్లె ఎస్ఐ**



**బనగానపల్లె, ఆగష్టు 18, ప్రభాతవార్తః** అప్పుల బాధ తట్టుకోలేక బనగానపల్లె ఎస్ఆర్‌బీసీ కాల్వలో దూకి ఆత్మహత్య చేసుకోవాలనుకున్న దంపతులను బనగానపల్లె ఎస్ఐ దుంగిరెడ్డి కాపాడిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన చిన్నమద్దిలేటి అనే వ్యక్తి బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్‌కు ఫోన్‌చేసి తన అన్న మద్దిలేటి వదిన శశికళలు అప్పులబాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో బనగానపల్లె వైపువచ్చారని ఆత్మహత్యచేసుకునే ముందు సమాచాం ఇస్తున్నామని తన వదిన తనకు ఫోన్ ద్వారా తెలిపిందని తాను తన బంధువులు ప్రస్తుతం అవుకు మండలం రామాపురంలో ఉన్నామని తాము సమయానికిచేరుకోలేని పరిస్థితుల్లో ఉన్నందున వారిని వెతికికాపాడాలని అభ్యర్థించారు. బనగానపల్లె అర్బన్ సిఐ ప్రవీణ్‌కుమార్ వెంటనే సదరు ఫోన్‌నంబర్‌ను ఆ వ్యక్తిద్వారా తెలుసుకొని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సహాకారంతో ఆ ఫోన్‌నంబర్ లోకేషన్ తెలుసుకున్నారు. ఎస్ఐ దుగ్గిరెడ్డి సిబ్బందిని సదరు దంపతులు ఉన్న రవ్వలకొండకు వెళ్లె మార్గంలో ఎస్ఆర్‌బిసి కాల్వ వంతెనపై ఉన్నట్లు వారిని గుర్తించి వారిని ఆత్మహత్యయత్నప్రయత ్నం చేయకుండా నివారించారు. ఎస్ఐ వారిరువురిని సిఐ వద్ద హాజరుపరిచారు. ఆత్మహత్యయత్నానికి గల కారణాలు విచారించగా వారు తమకు రూ.3 లక్షల అప్పులున్నాయని తాము కూలీపని చేసుకుంటూ ఆ అప్పులను తీర్చేమార్గం కనిపించక ఎస్ఆర్‌బిసి కాల్వలో దూకి ఆత్మహత్యచేసుకుందామనే ఉద్దేశంతో బనగానపల్లె కెనాల్ వద్దకు వచ్చినట్లు తెలిపారు. సిఐ వారితో మాట్లాడుతూ జీవితం చాల అమూల్యమైందని చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యచేసుకోవాలనుకోవడం సరికాదని సంకల్పంతో కష్టాలను అధిగమించాలని వారికి మనోధైర్యంతో వారి బంధువులతో పాటు సదరు దంపతులను ఇంటికి పంపారు. సకాలంలో వెళ్లి రెండు నిండు ప్రాణాలు కాపాడిన బనగానపల్లె ఎస్ఐ దుగ్గిరెడ్డిని పోలీస్‌సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు 18, ప్రభాతవార్త :**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా)సోమవారంనాడు శ్రీ నటరాజడ్యాన్స్ అకాడమి, కడప వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణనాథం, మూషికకవాహన, శివతాండవం, ఓం నమ:శివాయా, అమ్మ పరమేశ్వరి, అఖిలాండేశ్వరి తదితర గీతాలకు జయశ్రీ, ప్రతిభ, హిమబిందు, అనిత, శరణ్య, క్రాంతికుమార్, తదితరులు నృత్య ప్రదర్శన చేసారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ, బుర్రకథ, సం ప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## జీవితభీమా చేయడంవల్ల ఎంతో ప్రయోజనం

**– బ్యాంకు మేనేజర్ రాజ్యలక్ష్మి**

**పగిడ్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త :**



జీవితభీమా చేసుకోవడంవల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందనీ పగిడ్యాల కెనరా బ్యాంకు మేనేజరు రాజ్యలక్ష్మి అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం మండల మహిళా సమాఖ్య సమావేశం ఎపిఎం కళావతి అధ్యక్షతన జరిగింది. మేనేజరు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆర్‌బిఐ నిబందనల ప్రకారం రుణసౌకర్యం కల్పించడం జరుగుతుందని అందుకు విరుద్ధంగా చేయడానికి వీలు లేదన్నారు. జీవిత భీమా చేయడం వల్ల ఇటీవల యజమాని మృతి చెందడంతో వారికుటుంబానికి రూ. 2లక్షలు ఇవ్వడం జరిగిందనీ ఎపిం కళావతి తెలిపారు. ప్రతి ఒక్కరు జీవితబీమా చేసుకోవడంవల్ల ఎంతో ఉపయోగకరంగా వుంటుందన్నారు. మండల మహిళా సమాఖ్య సభ్యులకు ప్రభుత్వ పథకాలను గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెరట్లో అవసరమైన కూరగాయలు పెంచుకొని కుటుంబ అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా వుంటాయనీ, విత్తనాల ప్యాకెట్లు రూ. 30 చొప్పున 400 ప్యాకెట్లు విత్తనాలను మండల మహిళా సమాఖ్య సభ్యులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎ.దామోదరరెడ్డి, రీసోర్సు పర్సన్స్ కొమ్ముపాలెం శ్రీనివాసులు, కె.వెంకటేశ్వర్లు, ఎల్‌సి సుమతి, సిసిలు, విఓఎలు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నిర్మల, ఉపాధ్యక్షురాలు నర్సమ్మ , మహిళా సభ్యురాల్లు పాల్గొన్నారు.

## అధిక వర్షాల కారణంగా వేరుశనగ పంటలో జాగ్రత్తలు అవసరం

**గోనెగండ్ల, ఆగస్టు 18, ప్రభాతవార్త :**



ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణ ంగా గోనెగండ్ల మండలంలో వేరుశనగ పంట దెబ్బతిన్నదని ఏవో హేమలత అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోనెగండ్లతో పాటు పలు గ్రామాలలో వర్షంకు దెబ్బతిన్న వేరుశనగ పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు సలహాలు అందజేశారు. అధిక వర్షాల కారణంగా చేతికి వచ్చిన వేశనగ పంట దెబ్బతింటుందని తెలిపారు. పంటలో యాజమాన్యపద్ధతులు పాటించాలని కోరారు. వర్షంకు ముందు వేరుశనగ పంటను కోయరాదని తుఫాన్ వాతవరణం నేపధ్యంలో పంటను కుప్పలుగా వేసి టార్ఫాలిన్ కప్పి కుప్పలు వేసుకోవడం వల్ల నష్టనివారణ నివారించుకోవచ్చునని తెలిపారు. కాయలు రంగులుమారి తడిచినట్లు అయితే పచ్చికాయలు అమ్ముకొని నివారణ చేసుకోవచ్చునన్నారు.

## అకాల వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించి యుద్ధప్రాతికపదికన సహాయకచర్యలు చేపట్టాలి

**: అఖిలభారత కిసాన్ మహాసభ జిల్లా నాయకులు బోయమునిస్వామి డిమాండ్**

**ఆలూరు రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో ఎడతెరిపిలేకుండ కురుస్తున్న వర్షాల వల్ల సంభవించిన నష్టం నివారణకు జాతీయ విపత్తుగా ప్రకటించి యుద ్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికారులు, మండల అధికారులు, రైతుల పంటపొలాలను పరిశీలించి ఏఏ పంటలు ఎంతమేరకు నష్టపోయారు, ఎంత పంట దెబ్బతింది అన్నది సర్వే నివేదికలు తయారుచేసి కేంద్రరాష్ట్రప్రభుత్వాలకు పంపాలని అఖిభారత కిసాన్ మహాసభ జిల్లా నాయకులు బోయమునిస్వామి, సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు సోమవారం అఖిలభారత రైతు మహాసభ సంఘం ఆధ్వర్యంలో ఆలూరు మండలం తుమ్మలబీడు గ్రామంలో రైతులు సాగుచేసిన పత్తిపంటను పరిశీలించారు. అధికవర్షాల వల్ల నాలుగు ఎకరాల్లో పత్తికాయలు నల్లగా మారిన పంటను పరిశీలించారు. అలాగే పంట కుళ్లిపోయి పాడైపోయిందని, అన్ని రకాల పంటలు కూడ దిగుబడి లేక ఎదుగుదల లేక కుళ్లిపోయి పాడైపోయి కొట్టుకు పోయి నష్టపోయారన్నారు. రైతులు ఎకరాకు రూ.30వేల నుంచి రూ.40వేల రూపాయల ప్రకారం పెట్టుబడి పెట్టి పంటచేతికి రాక అతివష్టి వల్ల పంటనష్టపోవడంతో పాటు పచ్చికరువు ఏర్పడిందన్నారు. రైతులను ఆదుకుని దేశానికి అరధాన్యాలు పండించి అన్నంపెట్టే రైతు ఘోరమైన కష్టాలు, బాధలు అనుభవిస్తున్నారని, ప్రకృతి వైపరీత్యాలతో పంటలు పూర్తిగా నాశనం అయ్యాయయన్నారు. పాలకవర్గాలు స్పందించి ఎకరాకు రూ.30వేల చొప్పున నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని అఖిలభారత మహానభ సంఘం తరపున బోయ మునిస్వామి డిమాండు చేశారు. వర్షాల వల్ల రాష్ట్రంలో వ్యవసాయరంగం కుదేలైందని, తక్షణమే రాష్ట్రప్రభుత్వం పంట నష్టబీమాపథకాన్ని అమలు చేయాలని డిమాండు చేశారు. ఆలూరు మండలం తుమ్మలబీడు గ్రామ పంటలను వారు పరిశీలించారు. అఖిలభారత మహాసభ నాయకులు ఆలూరు నాగరాజు, రంగన్న, ఉచ్చప్ప, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

**మంత్రాలయం, ఆగస్టు18, ప్రభాతవార్త;**



మండలలోని మాధవరం గ్రామంలో ఉన్న సెయింట్ మార్తోమా ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. చాగలమర్రి క్రిష్టియన్ ఫెలోషిప్ డాక్టర్ ప్రకాష్‌జార్జ్, మాధవరం హైస్కూల్ కరస్పాండెంట్ జాన్‌జాకబ్ ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. వీరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ఆనంద్, రాజారత్నం, నరసయ్య, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఎంతో మేలు

**చాగలమర్రి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించి ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ సూచించారు. చాగలమర్రి పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో ప్రకృతి వ్యవసాయ పెద్దవంగలి యూనిట్ ఇంచార్జి కదిరిబాష, శెట్టివీడు యూనిట్ ఇంచార్జి నిరంజన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయపద్దతిలో సాగుచేసి పండించిన ఆకుకూరలు, కూరగాయల విక్రయ కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు రైతులు వ్యవసాయ ప్రకృతి వ్యవసాయపద్ధతులను ప్రోత్స హించాలని తెలియజేశారు. ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సేంద్రీయ పద్దతిలో సాగుచేసిన ఆకుకూరలు, కూరగాయలను విక్రయిస్తారని వారు తెలిపారు. . కార్యక్రమంలో మండలపరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ బషీర్, ఐసిఆర్‌పిలు బాబు, వి.బాష, నరేష్; వీరభద్రుడు, రవి, నాగూర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌పై డిప్యూటీ ఎంపిడిఓకు ఉపసర్పంచ్ ఫిర్యాదు

**వెల్దుర్తి, ఆగస్టు 18, ప్రభాతవార్త :**

వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌పై ఉపసర్పంచ్ శ్వేతనాగేంద్ర సోమవారం డిప్యూటీ ఎంపిడిఓ రవికిశోర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ సర్పంచ్ అవినీతికి పాల్పడినట్లు పలు ఆరోపణలు చేశారు. గ్రామపంచాయతీ నిధులను సర్పంచ్ దుర్వినియోగం చేశారని ఆరోపించాం.

## అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

**వెల్దుర్తి, ఆగస్టు 18, ప్రభాతవార్త :**

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్‌హెల్పర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జె.లలిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ రద్దుచేయాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని కోరుతూ ఆగస్టు 21న దేశవ్యాప్తంగా అఖిలభారత అంగన్‌వాడీ యూనియన్ బా ్లకేడె నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. అఖిల భారత పిలుపులో భాగంగా సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ అంగన్‌వాడీ యూనియన్లు ఉమ్మడిగా ప్రాజెక్టు, మండల కేంద్రాల్లో చేపట్టే నిరసనలను జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# దేవాలయ ఆస్తులను పరిరక్షించాలి..!



**ఆదోని, ఆగస్టు18, ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయ చరస్థిర ఆస్తులను పరిరక్షించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోవిందరావు, అసెంబ్లీ నాగరాజు గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కి శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంకు సంబంధించిన ఆస్తులను మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు కాజేసే ప్రయత్నం చేస్తున్నారని, దేవాలయ ఆస్తులను పరిక్షించేందుకు చర్యలు ప్రభుత్వం ద్వారా చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజరాజేశ్వరి అమ్మవారు నలభై సంవత్సరాలుగా ఆదోని పట్టణంలోని హనుమాన్‌నగర్ ప్రాంతంలో నివాసముంటూ, ప్రజల్లో భక్తి విశ్వాసాలను పెంపొందించి, భక్తుల సహకారంతో శ్రీ రాజరాజేశ్వరి దేవాలయాన్ని నిర్మించి అభివృద్ధి చేసి భక్తులందరికీ ప్రేరణగా నిలిచారన్నారు. దేవాలయానికి, ట్రస్టుకు స్థిర, చర ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటాయని భక్తులు తెలియజేస్తున్నారు అన్నారు. అయితే 16.08.2025 నా తెల్లవారు జామున అమ్మవారు మృతి చెందడం పట్ల అనేక అనుమానాలను భక్తులు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అయితే మూడేళ్ల క్రితం అమ్మవారు ఆరోగ్యం క్షీణించడంతో, స్థానిక వైసిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో వారి అనుచరులు దేవాలయం మరియు ఆస్తులపై కన్నేసి వివిధరుపాలలో కాజేయాలనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. దేవాలయం ట్రస్ట్‌కు సంబంధించిన స్థలాలు, ఆస్తుల పత్రాలు కూడా రాత్రికి రాత్రే మాయం చేశారని భక్తులు ఆరోపిస్తున్నారాని అన్నారు. ప్రజలు భక్తి విశ్వాసంతో విరాళాలు ఇచ్చి నిర్మించిన దేవాలయం, దానికి సంబంధించిన ఆస్తులు, ఆభరణాలు ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలకోసం దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం పర్యవేక్షణ చేసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. **డిమాండ్లు:** రాజేశ్వరి అమ్మగారి మృతి పై పూర్తి స్థాయి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేవాలయం ట్రస్ట్ ఆభరణాలు, స్థలాలు, ఆస్తులపై పూర్తి వివరాలు సేకరించి, ప్రభుత్వ ఆధీనంలో ట్రస్ట్ ఏర్పరిచి, ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలు చేయాలని కోరారు. 3. గతంలో అమ్మవారు ఇచ్చిన రాత పత్రాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అన్నీ సేకరించి, వాటిని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. దేవాలయం నిర్వహణలో భక్తులకు నమ్మకం కలిగే విధంగా పారదర్శక వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయములో జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ, పోలీస్ శాఖలు సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకొని భక్తుల విశ్వాసాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. నార్త్ మండల అధ్యక్షుడు మహదేవ, సెంట్రల్ మండలం నాగార్జున, సౌత్ మండల మా భాష, పెద్ద తుమ్మల మండల అధ్యక్షుడు గోపి, మహిళ నాయకురాలు వినిత గుప్తా, న్యాయవాది లోకేష్ కుమార్ రామకృష్ణ, కిరణ్, విశ్వనాథ్, ఉరుకుంద, ఈశ్వర్, పాల్గొన్నారు.

## టీడీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం



**గోనెగండ్ల, ఆగస్టు 18, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం అని మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు, బేతాళ బడేసాబ్, రామాంజినేయులు అన్నారు. మండల కేంద్రమైన గోనెగండ్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నాయకుల సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజిలు మరియు సంక్షేమ పథకలతో మోగా డీఎస్సీ, దీపం పథకం ద్వార ఫ్రీగా మూడుగ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకంతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికి 13వేలు ఇవ్వాడం జరిగిందని అన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకంతో ప్రతి రైతుకు ఆర్థిక సహాయం , స్త్రీ శక్తి పథకంతో మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన ఉచిత బస్సు ప్రయాణం ఇలాంటి ఎన్నో పథకలు ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అని వారు అన్నారు. టీడీపీ నాయకులు కాంట్రక్టర్ షేక్షవలి, అక్బర్‌వలి, శ్రీధర్‌నాయుడు, ఫకృద్దీన్ మాజీ సర్పంచ్ రంగముని, ఉట్ల రంగస్వామి, రమేష్‌నాయుడు, రాంపురం రఫిక్, పొట్ట రామాంజినేయన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 21న స్వర్ణామృత ప్రాసనం మందు పంపిణీ

**- ఏర్పాట్లు పూర్తి చేసిన అవోపా పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా**

**- స్వర్ణామృత మందును సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**



**ఆదోనిలీగల్, ఆగస్టు18, ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఈనెల 21వ తేదీన(గురువారం) ఉదయం 7 గంటల నుంచి దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ చేతులమీదుగా 15వ విడత స్వర్ణామృత ప్రాసనం మందు పంపిణీ చేస్తున్నట్లు అవోపా పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా సోమవారం తెలిపారు. ఆరు నెలల నుంచి 16 యేళ్లలోపు పిల్లలకు ఉచితంగా ఈ మందును అందిస్తున్నట్లు చెప్పారు. కొత్తగా స్వర్ణామృతం మందును తీసుకునే వారు 9849478178 నంబర్‌ను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మందు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఈనెల 20లోపు గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేసుకోండి



**చాగలమర్రి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉండి లబ్ధిపొందని రైతులు ఈనెల 20వ తేదీలోగా రైతుసేవాకేంద్రాల్లో గ్రీవెన్స్ మాడ్యూల్‌లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ కోరారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన సోమవారం మాట్లాడుతూ అర్హతను నిర్ధారించడంలో ఉన్నతస్థాయిపరిశీలన, ధృవీకరణలో తిరస్కరణకు గురైన రైతులు, పథకానికి అర్హులై ఈకెవైసి చేసుకోక తిరస్కరణకు లోనైన రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించి అన్నదాతసుఖీభవ పోర్టల్‌లో తగిన ధృవీకరణ పత్రాలతో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని సూచించారు. జూలై 27వరకు స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి వారిలో అర్హులను గుర్తించి ప్రభుత్వ నిధులు జమచేస్తారని ఆయన తెలిపారు.

## స్త్రీశక్తి పథకం మహిళలకు ఎంతో ఉపయోగం

**- టిడిపి నాయకులు**



**పగిడ్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకం మహిళలకు ఎంతో ఉపయోగమని టిడిపి సీనియర్ నాయకులు లోకానందరెడ్డి, రామిరెడ్డి అన్నారు. పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో సోమవారం వారు మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం వల్ల ఆర్‌టిసి బస్సులలో ఉచితంగా ప్రయాణం చేసేందుకు నిరుపేద మహిళలకు గ్రామం నుండి పట్టణాలకు రోజు కూలీలకు వెళ్లే మహిళలకు విద్యార్థినీలకు, మహిళా ఉద్యోగస్తులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. స్త్రీశక్తి పథకం పట్ల పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు, జనసేన కార్యకర్తలు, బుక్‌కీపర్స్, మహిళా ప్రయాణికులు ఆర్‌టిసి బస్సుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల ఫ్లెక్సీలు కట్టి వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బస్సు డ్రైవర్, కండెక్టర్‌కు దుశ్శాలువాలు కప్పి పూలమాలువేసి సన్మానం చేశారు. బస్సులో ప్రయాణం చేస్తున్న మహిళలకు నందమూరి బాలకృష్ణ, మోక్షజ్ఞ సేవాసమితి అధ్యక్షులు బండారు శ్రీనివాసులు, 40మందికి జాకెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు రామిరెడ్డి, జలిజ వెంకటేశ్వర్లు, ప్రభాకర్, చాకలి రామస్వామి, జనసేన కార్యకర్తలు బండారు మద్దిలేటగి, బండారు రవి, చింతల మునిస్వామి, కేశం శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎఫ్‌ఎంసి 5 యూనిట్ లో రోగుల కు తీవ్ర ఇబ్బందులు

**: అభివృద్ధి కమిటీ సభ్యులు పిటి సాయి ప్రదీప్**



**కర్నూల్ హాస్పిటల్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఈరోజు ఎఫ్ ఎం సి 5 6 7 యూనిట్ లో రోగులు ఉండే బాత్రూంలో డోర్లు లేవని అదేవిధంగా నీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉదయం వస్తాయి. మధ్యాహ్నం కల్లా నీటి సరఫరా రాదని. అక్కడ నీరు కూడా బయటికి వెళ్లడం లేదని, పారిశుద్ధం కూడా పూర్తిగా లోపించిందని బాత్రూంలని పారిశుద్ధ కార్మికులు సరిగా శుభ్రపరచడం లేదని అదేవిధంగా యూనిట్ లో ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదని, సెక్యూరిటీ సిబ్బంది కూడా లేరని, వార్డులో పలు దొంగతనాలు కూడా జరిగాయని రోగులు కమిటీ సభ్యులు సాయి ప్రదీప్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సభ్యులు వెంటనే పారిశుద్ధ సిబ్బందిని పిలిపించి, బాధ్యతగా వ్యవహరించాలని, మరలా ఇలాంటి సంఘటనలను పునరావతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పారిశుద్ధ లోపం కారణంగా ప్రజారోగ్యం దెబ్బతింటుందని ముఖ్యంగా పిల్లలు మరియు వృద్ధులు ఎక్కువగా ప్రభావితం అవుతారని ప్రజారోగ్యంపై ప్రభావం ఈగలు దోమలు బెడద పెరిగి డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వస్తాయని రోగులు ఆరోగ్య సమస్యతో ఆసుపత్రికి వస్తే మరొక సమస్య కొని తెచ్చుకుంటున్నారని, పై సమస్యలన్నీ వైద్యశాల పరివేక్షకులు దృష్టి తీసుకెళ్లి, రోగుల సమస్యలు తీర్చేందుకు కృషి రోగులకు హామీ ఇచ్చారు.

## ప్రతి ఒక్కరూ అవయవదానంపై అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల హాస్పిటల్,ఆగస్టు18, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ అవయవదానంపై అవగాహన కలిగి ఉండాలని, అవయవ దానం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి జీవితంలో వెలుగులు నింపే అవకాశం ఉంటుందని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో గత జూన్ మాసం మొట్టమొదట అవయవదానం చేసిన బొప్ప సుజాత కుటుంబసభ్యులకు రూ.50వేల నగదు పారితోషికం, ప్రశంసాపత్రాలను కలెక్టర్ అందజేసి వారిని అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల మండలం గుంతనాల గ్రామనివాసి బొప్పా సుజాత గోస్పాడు మండలం తేళ్లపూరి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తుండేవారు. గత జూన్‌నెల ఒకటో తారీఖున సుజాత రోడ్డు ప్రమాదానికి గురవ్వగా బతికించడం కోసం డాక్టర్లు తీవ్రంగా కృషి చేశారని తెలిపారు. అయినా ఆమె బ్రెయిన్ డెత్‌కు కావడంతో వారి సోదరి డాక్టర్ విజయ, సోదరుడు సునీల్ కుటుంబసభ్యులను అవయవదానం కోసం ఒప్పించి రెడ్‌క్రాస్‌ను సంప్రదించారు. జూన్ 5న రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అవయవదానం చేయించి ఏడుగురి జీవితాలలో వెలుగు నింపేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. బొప్పా సుజాత సోదరి డాక్టర్ విజయ మాట్లాడుతూ అవయవదానంపై చాలామందికి అపోహాలు ఉన్నాయని మన కుటుంబసభ్యులు ఎవరైనా చనిపోయినప్పుడు వారి అవయవాలు దానం చేయడం వల్ల తమ మనుషులు బ్రతికి ఉన్నారన్న సంతృప్తి కలుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డీఆర్ఓ రామునాయక్, పాల్గొన్నారు.

## కాఫర్‌వైర్ దొంగలు అరెస్టు

**- సిఐ రమేష్‌బాబు**



**కొలిమిగుండ్ల, ఆగస్టు 18, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కేసినేనిపల్లి వద్ద దాల్మియా సిమెంట్ సమీపంలో సంజామల నుండి రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ త్రిమూర్తి హైటెక్ సిటి ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న రైల్వేలైన్‌కు వేసిన కాఫర్ వైరును దొంగలించారని 15-08-2025న ముక్క వెంకటనాథ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసిన విషయం విధితమే. ఆ కేసుకుసంబంధించి సోమవారం మధ్యాహ్నం 12.30 మీర్జాపురం గ్రామం సుంకులమ్మగుడి వద్ద కాఫర్ వైర్ దొంగలను అరెస్టుచేసి వీరి నుండి రూ.3.10 లక్షల నగదు, 50 కేజీల కాఫర్ వైరు, సుమారు రూ.60 వేలు విలువచేసే వైర్ కట్టర్‌లు, 15 లీటర్ల నాటుసారా వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకొని మొట్టె రామాంజనేయులు, పిక్కిలి రామచంద్రుడు, మార్కె కళ్యాణ్‌కుమారు, పిక్కిలి వెంకటసుబ్బయ్య, పిక్కిలి వెంకట నరసింహా నాయుడులను అరెస్టుచేసినట్లు కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు సిఐ రమేష్ బాబు తెలిపారు. సిఐ మాట్లాడుతూ మండలం చుట్టుపక్కల సిమెంటు ఫ్యాక్టరీ ఉన్నందు వల్ల ప్రమాదాలకు గురవుతారని వారు ప్రాణాలను కాపాడుకోవాలని ఏవరు ఇలాంటి దొంగతనాలకు పాల్పడవద్దని ఇంకా ఈ కేసుకు సంబంధించి కొంతమంది ముద్దాయిలను అరెస్టుచేయాల్సి ఉందని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈకేసుకు సంబంధించిన ఇంకా రికవరిచేయాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ గోపాల్ పాల్గొన్నారు.

## వైభవంగా సిద్దేశ్వరస్వామి జాతర



**ఆలూరు రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఆలూరులో శ్రావణమాసం నాలుగవ సోమవారం సిద్దేశ్వర స్వామి జాతర వైభవంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుఝామున గంగిపూజ, కుంకుమార్చన మహారుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం మేళతాళాల నడుమ ఉత్సవమూర్తులను ఊరేగించారు. మధ్యాహ్నం హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సిద్దేశ్వర ఆలయకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిన్నారుల భరతనాత్య నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. సాయంత్రం సిద్దేశ్వరస్వామి తేరు ఎదురు బసవన్న వరకు ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయకమిటీసభ్యులు, గ్రామస్తులు, పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడ వీరశైవలింగాయత్ తరపున శ్రీభీమలింగేశ్వరస్వామి దేవాలయం నుంచి రథోత్వానికి గజమాల సమర్పించారు. వీరశైవలింగాయత్, భీమలింగేశ్వరస్వామి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు. రథోత్సవానికి ఆలూరు ఎస్ఐ మహబ్‌బాష ఆధ్వర్యంలో భారీబందోబస్తు నిర్వహించారు.

## రామకృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం..

**- వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి - అంత్యక్రియలకు రూ.10 వేలు అందజేత**



**మంత్రాలయం, ఆగస్టు18, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన వైసీపీ కార్యకర్త రామకృష్ణ అనారోగ్యంతో మృతిచెందడం చాలా బాధాకరమని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి అన్నారు. సోమవారం రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. బాధితా కుటుంబానికి అండగా ఉంటామని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలంటూ భరోసానిచ్చారు. వీరి వెంట సర్పంచ్ భీమయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా దిబ్బల సోమప్పస్వామి రథోత్సవం


**- భక్తుల జయజయ ధ్వనుల మధ్య ముందుకు కదిలిన రథ చక్రాలు**

**- ఆంధ్ర నుంచే గాక కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**




**హాలహర్వి, ఆగస్టు18, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ దిబ్బల సోమప్పస్వామి రథోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రథోత్సవ ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతి పూజ తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి మంగళహారతులు, కోలాట, నందికోలు, నృత్యాల ప్రదర్శ, కుంభోత్సవం నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపు నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులను రథంపై ప్రతిష్టించి ఆలయ పూజారులు రథానికి పూజలు చేశారు. అనంతరం భక్తుల జయజయ ధ్వనుల మధ్య స్వామివారి రథ చక్రాలు ముందుకు కదిలాయి. రథాన్ని ఎదురు బసవన్నగుడి వరకు లాగారు. అక్కడ ఎదురు బసవన్నకు పూజలు చేసి తిరిగి రథాన్ని యధా స్థానానికి చేర్చారు. రథోత్సవ ఉత్సవాలను తిలకించేందుకు ఆంధ్ర, కర్ణాటక నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హాలహర్వి ఎస్ఐ మారుతి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతియేటా శ్రావణమాసంలో నాలుగో సోమవారం రోజున స్వామివారి రథోత్సవ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దిబ్బలింగ, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్ కు దరఖాస్తుల ఆహ్వానం



**నందికొట్కూరు,ఆగష్టు 18,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరల కాలపరిమితో బార్ అండ్ రెస్టారెంట్ నడుపుకొనుటకు లైసెన్స్ దారులకు అహ్మనిస్తూ నూతన పాలసీ ప్రకటించింధి. నంద్యాల జిల్లా మొత్తం 19 బార్ అండ్ రెస్టారెంట్‌లకు అనుమతి వచ్చిందని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ గెజిట్ ప్రకటించినట్లు నందికొట్కూరు ఎక్సైజ్ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. నందికొట్కూరు మున్సిపాల్టికి-1 కేటాయించారని బార్ అండ్ రెస్టారెంట్‌కు మొదటి సంవత్సరానికి రూ. 35 లక్షలు లైసెన్స్ ఫీజు అని ఆయన తెలిపారు. అలాగే 2026-27కు గాను రూ. 38.50 లక్షలు, 2027-28 సంవత్సరానికి రూ. 43.50లక్షలు ఫీజు చెల్లించాలని ఆయన తెలిపారు. 2025 సెప్టెంబర్ 1 నుంచి 2028.ఆగష్టు 31 వరకు మూడు సంవత్సరాల కాలపరిమితి బార్ అండ్‌రెస్టారెంట్ నడుపుకొనుటకు లైసెన్స్‌దారులకు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క దరఖాస్తు రూ. 5 లక్షలు చెల్లించి అన్‌లైన్, ఆఫ్లైన్, హైబ్రిడ్ విధానములో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ నెల 26వ తారీకు సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు సమర్పించ వచ్చునని సిఐ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఈ నెల 28న నంద్యాల జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన దరఖాస్తులు ఎంపిక చేయబడుతాయని ఆయన తెలిపారు.

## ఉత్తమ అవార్డు పొందిన సబార్డినేటర్‌కు సన్మానం



**పత్తికొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న విఆర్వో నాగేంద్ర, సబార్డినేటర్ రంగస్వామి 79వ స్వాతంత్ర దినోత్సవం సంధర్భగా ఉత్తమ సేవా అవార్డులను మంత్రి టీజి భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష చేతుమీదుగా అందుకున్నారు. సోమవారం వారిని ఏపి ఎన్జీవో సంఘం రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో శాలువలు కప్పి పూమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సాయిబాబా, కార్యదర్శి రమేష్, సభ్యులు రవికుమార్,బాలకృష్ణ, పెన్స్‌న్‌దారుల అసోసియేషన్ అధ్యక్షులు టిఎండి హుసేని, సిబ్బంది పాల్గొన్నారు.

## క్లస్టర్ యూనివర్శిటి ఎఫ్ఎసీ రిజిస్ట్రార్‌గా డాక్టర్ జి శ్రీనివాస్



**కర్నూలు విద్య, ఆగష్టు 18, ప్రభాతవార్త:** క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్‌గా ఉన్న డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పనికాలం ముగియడంతో క్లస్టర్ యూనివర్శిటి ఇంచార్జ్ వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరావు కొత్త రిజిస్ట్రార్‌గా సిల్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాస్‌ను ఎఫ్ఏసి రిజిస్ట్రార్‌గా ఉత్తర్వులు జారీచేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, రాయలసీమ యూనివర్శిటి రిజిస్ట్రార్ విజయకుమార్, ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరాశాంతి, క్లస్టర్ యూనివర్శిటి డీన్‌లు అక్తర్ భాను, నాగరాజు శెట్టి, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్స్ బాలసుబ్రమణ్యం, అధ్యాపకులు డాక్టర్ యల్లా కృష్ణ, డా.బంగారు బాబు, డా.ఓబులేసు, డా.వెంకన్న, హారిష్‌కుమార్ పాల్గొన్నారు.

## రైతాంగానికి యూరియా అంధించి ఆదుకోవాలి



**నందికొట్కూరు,ఆగష్టు 18,ప్రభాతవార్త:** వర్షాలు కురుస్తున్నందున రైతాంగానికి సకాలంలలో యూరియా ఎరువులు అంధించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా నాయకులు వి.రఘురాంమూర్తి, పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనువాసులు డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్ సెల్‌లో తహాసిల్దార్ బి.శ్రీనువాసులుకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతు రైతులు శ్రమించి వేసుకున్న పంటలకు సకాలంలో యూరియా లేకపోవడం వలన పంటను కాపాడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి రైతులు మొక్కజొన్న, పత్తి, మిరప,ఉల్లి తదితర పంటలు వేసుకున్నప్పటికి యూరియా కొరత ఉండడంతో పంట ఎదుగుదల లేక తక్కువ దిగుబడి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. ఫర్టిలైజర్స్ దుకాణాలలో యూరియాకు మరి కొన్ని మందులు కొనాలని దుకాణాల దారుల రైతులపై ఒత్తిడి తెస్తున్నారని అధికారులు దీనిపై తగు చర్యలు తీసుకొని రైతులను ఆదుకోఆలని వారు డిమాండ్ చేశారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం



**ఆస్పరి,ఆగష్టు 18,ప్రభాతవార్త:** జిల్లా ఉత్తమ తహాసిల్దార్‌గా అవార్డు ప్రశంస పత్రం అందుకోవడం సంతోషంగా ఉందని దీంతో మరింత భాధ్యతను పెంచిందని మండల తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి తెలిపారు 79వ స్వాతంత్ర దినోత్సవ ం వేడుకలలో మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ తహాసిల్దార్‌గా రామేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉత్తమ సర్వేయర్‌గా నాగేష్ అవార్డు అందుకున్నారు. సోమవారం స్తానిక రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో రీ సర్వే డిప్యూటి తహాసిల్దార్ భీమేష్ అధ్యక్షతన అవార్డు గ్రహీతలను శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆర్.ఐ.రంగస్వామి, మండల సర్వేయర్ శ్రీనువాసులు, ఏఎస్‌వో రామాంజనేయులు, మాబు, గోవిందు, పులిశేఖర్, వీరేష్, సిబ్బంది, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## యాటకల్లు బ్రిడ్జిని పరిశీలించిన వైసిపి నాయకులు



**ఆస్పరి,ఆగష్టు 18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని యాటకల్లు గ్రామ సమీపంలో ఉన్న బ్రిడ్జి కూలిపోయింది. ఈ విషయం తెలిసిన వైసిపి ఎస్సీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుడిసె మహానంది, వైసిపి యూత్ విభాగం జిల్లా కార్యదర్శి మసాలా ప్రకాష్, ఎంపిటిసి తెవుల ప్రకాష్ పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు యాటకల్లు, కలపరి, తురనగల్లు, తోగులగల్లు, దొడగుండ, కైరుప్పల, కారుమంచి గ్రామస్తులు మండల కేంద్రమైన ఆస్పరికి వస్తూ ఉంటారని దీంతో పాటు ప్రైవేట్ ప్రభుత్వ, పాఠశాలలకు దాదాపు 200 మంది విద్యార్థులు రోజు ఇదే బ్రిడ్జిపై పోవలసి ఉంటుందని, గతంలో అధికారులకు ప్రభుత్వానికి ప్రజలు ఏన్నోసార్లు చెప్పిన పట్టించుకోలేదని, బ్రిడ్జి శిథిలావస్తు చేరి చాలా సంవత్సరాలు అయిందని అయిన పంచాయితీరాజ్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారించారని వారు విమర్శించారు. కావున వెంటనే ప్రభుత్వం నూతన బ్రిడ్జి నిర్మాణపు పనులు చేపట్టాలని లేని పక్షంలో ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. మణి, రవి, జయరాముడు, మునిస్వామి పాల్గొన్నారు.

## నోటీసులు జారీ

**వెల్దుర్తి, ఆగస్టు18, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల పరిధిలో కొంతమంది దుకాణదారులు ఆక్రమణలు చేశారని వారికి నోటీసులు ఇచ్చినట్లు మేజర్ గ్రామపంచాయతీ ఇఒ లక్ష్మీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ బాలుర హైస్కూల్ ఛైర్మెన్ చిన్న ఫిర్యాదు మేరకు జిల్లా అధికారుల ఆదేశాలతో ఈ నోటీసులు ఇచ్చామన్నారు.

## నేడు యథామామూలుగా పాఠశాలలు

**: ఎంఇఓ వీరరాఘవయ్య**

**రుద్రవరం, ఆగస్టు 18, ప్రభాతవవార్త :** మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలలు మంగళవారం యథామామూలుగా తెరుస్తున్నారని ఎంఇఓ వీరరాఘవయ్య సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు రాష్ట్రంలో ఎడతెరిపిలేకుండ వర్షాలు కురుస్తుండటంతో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారన్నారు. దీంతో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేశారన్నారు. మంగళవారం పాఠశాలలు తెరవబడుతాయన్నది తల్లిదండ్రులు గుర్తించి పిల్లలను పాఠశాలలకు పంపాలని ఎంఇఓ వీరరాఘవయ్య కోరుతున్నారు.

## ఎంపిడివో ఆఫీసు దగ్గర దివ్యాంగుల ధర్నా



**తుగ్గలి,ఆగష్టు 18,ప్రభాతవార్త:** స్తానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వెన్నెల మండల వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో తీసివేసిన దివ్యాంగుల పెన్స్‌న్లను వెంటనే పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ శ్రీరాములు దివ్యాంగులకు మద్దతుగా మాట్లాడుతు విచారణ పేరుతో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మండలంలోని వివిధ గ్రామాలలో పించన్లు తొలగించారని, 1998 నుండి తీసుకుంటున్న పించన్లను కూడా తొలగించారని, డాక్టర్ల చికిత్సలో తప్పిదాల కొన్ని ఉన్నాయన్నారు, సదరన్‌లో డాక్టర్ కనీసం మాకు ఆర్థోపెడిక్ వారికి 30 సెకన్లు,అంధులకు 5 నిమిషాలు,వినకిడి సమస్య లోపం ఉన్నవారికి మూడు నిమిషాలు మాత్రమే చికిత్సలు చేసి నిర్ధారించడం జరిగిందని, ఈ సమయంలో ఎలా లోపాలు ఎలా నిర్ధారణ చేస్తారని వారు ప్రశ్నించారు. కావున జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి తొలగించిన పించన్లను వెంటనే పురుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. దివ్యాంగుల సంఘం నాయకురాలు ప్రసన్నకుమారి, రామాంజనేయులు, దివ్యాంగులు అంజి, సత్యనారాయణ, రమేష్, జానకమ్మ, గోవిందరాజులు , మల్లికార్జున, నెట్టేకంఠమ్మ, గీతమ్మ పాల్గొన్నారు.


## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు దాటేప్రయత్నం చేయవద్దు

**- ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి**



**మహానంది, ఆగష్టు 18, ప్రభాతవార్త:** అల్పపీడనం ప్రభావంతో ఎడతెరిపిలేని భారీవర్షాల నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మహానంది మండల ఎంసీ ఫారం గ్రామ సమీపంలోని పాలేరువాగును పరిశీలించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. నల్లమల ఆటవీప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయన్నారు రాత్రి సమయంలో పాలేరువాగు అధికంగా ప్రవాహం ఉండే అవకాశం ఉందన్నారు. ఆ సమయంలో వాగు దాటే ప్రయత్నం చేయవద్దని తగు సూచనలు చేశారు.

## కార్పోరేట్ సంస్థల నుండి వ్యవసాయాన్ని రక్షించాలి




**పత్తికొండ, ఆగష్టు 18,ప్రభాతవార్త:** వ్యవసాయంలోకి కార్పోరేట్ కంపెనీలను రానీయ వద్దని, ట్రంప్ విధించిన 50శాతం సుంకాలు వెంటనే రద్దు చేసుకోవాలని, ఉచిత వాణిజ్య ఒప్పందాలను విరమించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతు పట్టణంలో సోమవారం చదువుల రామయ్య భవనం నుండి నాలుగు స్థంభాల వరకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, నరేంద్రమోడీ దిష్టి బొమ్మలను ఊరేగించి ధగ్ధం చేశారు. ముఖ్య అతిథిగా హాజరయిన రైతు సంఘం గౌరవ అధ్యక్షడు పి.రామచంద్రయ్య మాట్లాడుతు భారత ప్రభుత్వం సామ్రాజ్యవాద దేశాలతో చేసుకున్న అన్ని స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను పార్లమెంట్‌లో చర్చించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా బలవంతంగా భూసేకరణ చేసి రైతుల దగ్గర భూములను లాక్కోవడం దారుణమని, భలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలన్నారు. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారు దేశాలు ఇస్తున్న సబ్సిడీలతో మన దేశానికి వ్యవసాయ ఉత్సత్తులు దిగుమతి అవుతున్నాయని దీని వలన మన దేశంలో వ్యవసాయ రంగం దెబ్బతింటుందని వీటిని నియంత్రించాలని ఆయన కోరారు. నాయకులు తిమ్మయ్య, ఎం.కారన్న, వెంకట్రాముడు, కారుమచి, నాగరాజు,రామాంజనేయులు,నెట్టికంఠయ్య పాల్గొన్నారు.

